


# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం.. ప్రజల కోసం

ఆదిలాబాద్, మంచిర్యాల

మంగళవారం 25 నవంబర్ 2025 పేజీలు : 8


ప్రజలకు అవగాహనతోనే

## చైతన్యం సాధ్యం

-సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరి కి అవగాహన తప్పనిసరి

-సైబర్ నేరగాళు ,మోసగిస్తున్న తీరూ తెలుసుకుంటూ అప్రమత్తతతో ఉండాలి

-సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 కి సంప్రదించాలి

-ఈవారం సైబర్ క్రైమ్ లో 14 ఫిర్యాదులు నమోదు అయ్యా యి

ఆర్థిక నేరాలలో గోల్డెన్ అవర్ ముఖ్యమైనది జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 24, (ప్రజా జ్యోతి):** దేశవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు వివిధ నూతన పద్ధతులలో ప్ర జలను మోసగిస్తున్న సందర్భా లలో ప్రజలకు అవగాహన అ ప్రమత్త తప్పనిసరిగా ఉండాల ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. సోమవా రం పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడు దల చేస్తూ, ప్రజలు ఆర్థిక సైబ ర్ నేరాలకు మోసపోయిన వెం టనే సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 లేదా జాతీయ సైబర్ క్రైమ్ వెబ్సైట్ లో ఫిర్యాదుల ను నమోదు చేయాలని తెలి పారు. ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ముఖ్యమైనదని, మోస పోయిన వెంటనే గ్రహించి ఫి ర్యాదు చేసిన యెడల, మోస పోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నా యని తెలిపారు. గత నెల లోక్ అదాల ద్వారా 24 కేసులలో 16 కేసుల నందు ఒక లక్ష 25 వేల రూపాయలను తిరిగి బా ధితులకు

-9లో

## దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది





-ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 24, (ప్రజా జ్యోతి):** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభు త్వం కట్టుబడి పని చే స్తుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదిలా బాద్ పట్టణం కైలాష్‌నగర్‌లో రూ.25 లక్షల వ్యయంతో ని ర్మించిన దివ్యాంగుల సంఘ భ వనాన్ని రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యాటక, సాం స్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇ న్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణా రావు సోమవారం ప్రారం భిం చారు. మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భవనాన్ని పరిశీ లించారు. దివ్యాంగుల సంక్షే మం కోసం రాష్ట్ర ప్రభుత్వం క ట్టుబడి ఉందని మంత్రి జూపల్లి పేర్కొన్నారు. దివ్యాంగుల జీవ న ప్రమాణాలను మెరుగు పరి చేందుకు ప్రభుత్వం పలు సంక్షే మ పథకాలను అమలు చేస్తోం దని తెలిపారు. రాబోయే రోజు ల్లో మరిన్ని చర్యలు చేపట్టి ది వ్యాంగులకు విద్య, ఉపాధి, స్వయం సమర్థతలో అవకాశా లు పెంపొంది స్తామని భరోసా ఇచ్చారు. కొత్తగా నిర్మించిన సంఘ భవనం దివ్యాంగుల సే వా కార్యక్రమాలు, సమావేశా లు, శిక్షణ లకు వినియోగ ప డు తుందన్నారు. ఈ సందర్భం గా స్థానిక దివ్యాంగుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ భ వనం నిర్మాణం చేపట్టిన ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేష్, స్థానిక ఎమ్మెల్యే పాయ ల్ శంకర్, అదనపు కలెక్టర్ రా జేశ్వర్, ఐ టి డి ఏ పి ఓ యువరాజ్, పలువురు ప్రజా ప్రతి నిధులు, అధికారులు పాల్గొ న్నారు.

**పేదల గృహ కల నిజం**

ఆదిలాబాద్ అర్బన్ మండలం అనుకుంట గ్రామంలో లబ్ధిదా రులు బాస గంగమ్మ, ఆమె భ ర్త రమేష్‌కు కేటాయించిన ఇం దిరమ్మ ఇల్లును సోమవారం జి ల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృ ష్ణారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి కి గ్రామస్తులు సంప్రదాయ

## నేటి సాయంత్రం వరకు చీరలు పంపిణీ పూర్తి

-ఉప ముఖ్య మంత్రి బట్టి విక్ర మార్క



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 24, (ప్రజా జ్యోతి):** ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని నేటి సాయంత్రం లోగా పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లాలోని అధికారులను ఆదే శించారు. సోమవారం హైదరా బాదులో నుంచి ప్రభుత్వం ప్ర ధాన కార్యదర్శి, ఉన్నతాధి కా రులతో కలిసి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి బట్టి మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కట్టు బడి పనిచేస్తోందని పేర్కొన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా అర్హత గల సంఘాలకు వడ్డీ రహిత రుణా ల కింద రూ.300 కోట్లు మం జూరు చేసినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా ఆదిలాబా ద్ జిల్లాలోని 6964 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.3 కోట్లు 3 లక్షలు విడుద లైనట్లు తెలిపారు. రేపు (నవం బర్ 25, 2025)న అన్ని నియో జకవర్గాల్లో స్థానిక శాసన స భ్యుల ఆధ్వర్యంలో వడ్డీరహిత రుణాల చెక్కులను స్వయం స హాయక సంఘాలకు పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లా కు కేటాయించిన ఇందిరా మ హిళా శక్తి చీరల పంపిణీని రే పు సాయంత్రంలోగా పూర్తి చే యాలని స్పష్టం చేశారు. అదన పు కలెక్టర్ శ్యామలాదేవి మా ట్లాడుతూ, మున్సిపాలిటీ పరి ధిలో నిర్మితమైన 982 రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం పూ ర్తయింద ని తెలియజేశారు. దీ నిపై స్పందించిన ఉప ముఖ్య మంత్రి, వీటి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి అర్హులై న లబ్ధిదారులకు అంద జేయా లని సూచించారు. అదేవిధంగా పిఎం ఏ వై జి పోర్టల్ లో పెం డింగ్ లో ఉన్న సర్వే వివరాల ను వెంటనే నమోదు చేయాల ని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి రవీందర్, హౌ సింగ్ నోడల్ అధికారి షకీర్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లలో బీసీలకు వ్యతిరేకంగా తీసిన

## జీవో 46 ను రద్దు చేయాలి

-బీసీ మహిళా జేఏసీ కన్వీనర్, అడ్వకేట్ పేరాం అలేఖ్య

-బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి మనోహర్

-జీవో నంబర్ 46 పత్రాలను తగులబెట్టిన బీసీ జేఏసీ నాయకులు



**మంచిర్యాల ,24,నవంబర్ (ప్రజా జ్యోతి ) :** స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు బీసీలకు వ్యతిరేకంగా తీసిన జీవో 46 ను రద్దు చేయాలని బీసీ మహిళా జేఏసీ జిల్లా కన్వీనర్ అలేఖ్య , బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి మనోహర్ లు డిమాండ్ చేశారు . మంచిర్యాల బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం జీవో నంబర్ 46 పత్రాలను బీసీ జేఏసీ నాయకులు తగులబెట్టారు . స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న కాంగ్రెస్ పార్టీ, మొన్నటి రోజున జీవో నెంబర్ 46 జారీ చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ ప్రజలను రాజకీయంగా అణగ తొక్కడానికి, బీసీలకు తీవ్రని అన్యాయాన్ని చేసిందని నిరసిస్తూ , మంచిర్యాల మార్కెట్ చౌరస్తా లో జీవో నంబర్ 46 పత్రాలను తగలబెట్టారు . ఈ సందర్భంగా బీసీ మహిళా జేఏసీ జిల్లా కన్వీనర్ అలేఖ్య , బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ వడ్డేపల్లి మనోహర్ లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీ ప్రజలకి 42 శాతం రిజర్వేషన్ కల్పి స్తామని చెప్పి, ఈ రోజున కేంద్ర ప్రభుత్వం సహకరించడం లేదని కుంటి సాకులు చెబుతూ, కేంద్ర మీద పోరాటం కూడా చేయకుండా, రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 ఇస్తూ పాత రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పడం అంటే బీసీ ప్రజలను

-9లో

## నూతన డిసిసి అధ్యక్షున్ని సన్మానించిన మందమర్రి యూత్ కాంగ్రెస్ నాయకులు



**మందమర్రి టౌన్ నవంబర్ 24 ప్రజా జ్యోతి:** మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైన పిన్నింటి రఘునాథ రెడ్డి ని మంచిర్యాల్ గద్దె రాగడి తమ స్వగృహం వద్ద మందమర్రి యూత్ కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువాతో సన్మానించి తపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.చెన్నూరు శాసనసభ్యులు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ఆశీర్వాదాలు తెలంగాణ రాష్ట్ర చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు పోతుందని అలాగే రాబోయే స్థానిక ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ విజయదుందుకి మోగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ యూత్ నాయకులు రాయబారపు కిరణ్, యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రెటరీ బియ్యపు రవి కిరణ్,ఒజ్జ గణేష్,చోటు,ధనుక్ రాజేష్,రేగుంట కిరణ్, మేర్గు సతీష్,మణిదీప్,సాయి కిరణ్,ప్రదీప్,యాసిన్, పార్థు,వెంకటేష్,పాల్గొన్నారు.

## ప్రయోగాలతోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు -కాంప్లెక్స్ హెచ్ఎం సంఘర్స్ రాజేశ్వరరావు



**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 24(ప్రజా జ్యోతి):** సాధారణ బోధన తో పాటు ప్రయోగాలతో బోధిస్తే తో ఉత్తమమైన ఫలితాలు వస్తాయని దండేపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సంఘర్స్ రాజేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం దండేపల్లి ఉన్నత పాఠశాలలో దండేపల్లి లక్సెట్టిపేట, జన్నారం మండలాల భౌతిక రసాయన శాస్త్రం సబ్జెక్టులకు సంబంధించిన ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రయోగశాలలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి కృత్యాన్ని విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని సూచించారు..ఈ సందర్భంగా దండేపల్లి లో ఏర్పడిన నూతన ప్రయోగశాలను ఆయన ప్రారంభించారు.. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు అప్పల మనోహర్,పాత రమేష్, ఉపాధ్యాయులు స్వప్న .నాగలత.పుష్ప .జ్యోతిర్మయి.పాల్గొన్నారు.

## డిసిసి నూతన అధ్యక్షున్ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మందమర్రి టౌన్ నవంబర్ 24 ప్రజా జ్యోతి:** మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షులుగా నియమితుడైన పిన్నింటి రఘునాథరెడ్డినీ తన నివాసంలో సోమవారం బత్తుల రమేష్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు సంగి సంతోష్ ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్. శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బత్తుల రమేష్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు సంగి సంతోష్ ఎస్సీ సెల్ మాజీ జిల్లా చైర్మన్.ఎండీ యాకుబ్ తోగరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పై చైతన్యం



**కొమురం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 24 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్రంలోని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వెనుకబడిన మండలాల్లో ఒకటైన తిర్యాని మండలం పలు సామాజిక%-%విద్యా సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో, ఆల్ ఇండియా చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం నేషనల్ వైస్ ప్రెసిడెంట్, సాంబశివరావు బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు మడవి శివప్రసాద్ కలిసి తిర్యాని మండలంలోని పలు గ్రామాలను సందర్శించి బాలల హక్కుల పరిరక్షణకు చైతన్యం మేలుకొలుపు ఈ బృందం గ్రామాల్లోని విద్యాలయాలు, అంగన్వాడీలను ప్రత్యక్షంగా పరిశీలించి, పిల్లల విద్యా హక్కులపై ఉన్న లోపాలను గుర్తిస్తూ ప్రజలను చైతన్యపరచడం గ్రామాల్లోని పటేళ్లు, ఆదివాసీ గుడాలు, గోండు%-%కోలాం సంఘాల అధ్యక్షులు, సర్పంచులు తదితర స్థానిక ప్రజాప్రతినిధులను కలిసి ప్రతి పంచాయతీలో "పిల్లలందరూ పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా, గ్రామాల్లో ఇప్పటికీ కనిపిస్తున్న బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణ అత్యంత ప్రాధాన్యమైన అంశాలని పేర్కొన్నారు. ఈ సమస్యలను ప్రభుత్వాలు మాత్రమే పరిష్కరించలేవని, సమాజం మొత్తం కలిసి ముందుకొచ్చినప్పుడే శాశ్వత మార్పు సాధ్యమవుతుందని మడవి శివప్రసాద్ స్పష్టం చేశారు

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నితిక పంత్



**కొమురం భీం జిల్లా ప్రతినిధి నవంబర్ 24 ప్రజా జ్యోతి:** జిల్లాకు నూతన ఎస్.పి. గా నియమితులైన నితిక పంత్ బాధ్యతల స్వీకరన అనంతరం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతలపై దృష్టి సారించి ఎలాంటి నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు

# మున్సిపల్ కార్మికుల వేతన సమస్యలపై కలెక్టర్‌కు వినతి



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 24 ప్రజా జ్యోతి:** కలెక్టరేట్‌లో సోమవారం మున్సిపల్ కార్మికులు తమ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. గత నాలుగు నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ పేర్కొన్నారు.కాగజ్‌నగర్ మున్సిపల్‌లో పనిచేస్తున్న కార్మికులకు సుమారు నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కుటుంబాలు సంక్షోభంలోకి వెళ్లాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న కోటిన్నర రూపాయల పీఎఫ్, ఈఎస్ఐ నిధులు కూడా ఇప్పటివరకు చెల్లించకపోవడంతో కార్మికులు ఆసుపత్రులకు వెళ్లినా వైద్యసేవలు నిరాకరించబడుతున్నాయని తెలిపారు.అదేవిధంగా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఏర్పడి 20 నెలలు గడిచినా, కార్మికులకు ఇంకా పాత గ్రామపంచాయతీ వేతనాలు మాత్రమే చెల్లిస్తున్నారని ఆయన మండిపడ్డారు. జీవో నెం.60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని పలుమార్లు కమిషనర్, జిల్లా కలెక్టర్‌ను కోరినా స్పందన లేకపోవడం విచారకరమన్నారు. ఐదు%-%ఆరు నెలల వేతనాలు ఒకేసారి పెండింగ్‌లో ఉండటంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కావున ఆసిఫాబాద్ మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడంతో పాటు, కాగజ్‌నగర్ మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ బకాయిలు తక్షణమే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. సమస్యలు తక్షణమే పరిష్కరించకపోతే సమ్మె దిశగా పోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వెలిశాల కృష్ణమాచారి, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్ల రాజయ్య, శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంజీవ్, జిల్లా నాయకులు మల్లేశ్, వినోద్, ప్రభాకర్, బాలేష్, అశోక్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### జైపూర్ ప్లాంట్‌లో

## మహిళలపై వేధింపుల ఆరోపణలు

**జైపూర్: నవంబర్ 24 (ప్రజా జ్యోతి)** జైపూర్ పవర్ ప్లాంట్‌లో మహిళా సిబ్బంది పై వేధింపులు జరుగుతున్నాయనే ఆరోపణలు వెలువడుతున్నాయి.రెండు విభాగాల్లో కొంతమంది అధికారులు అసభ్య ప్రవర్తనతో ప్రలోభపెడుతున్నట్టుగా ఉద్యోగులలో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రధాన అధికారి తన కార్యాలయంలో పనిచేసే డ్రైవర్‌ను మహిళలతో అనుచిత ప్రవర్తన చేశాడని ఆరోపణలపై విధుల నుండి తొలగించినట్టు మండలంలో చర్చనీయంగా మారింది.

# రిజైండర్లను త్వరగా సమర్పించాలి



**కొమరం భీమ్ జిల్లా ప్రతినిధి నవంబర్ 24 ప్రజా జ్యోతి :** రోజువారి దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తా కథనాలపై సత్వర చర్యలు తీసుకోవాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### -కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 24 ( ప్రజాజ్యోతి ):** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం కార్మిక శాఖకు సంబంధించిన, కార్మికుల ప్రమాద బీమా పెంపు సమాచార గోడ ప్రతులను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నాడు మాట ఇచ్చాడు - నేడు నిలబెట్టుకున్నాడు

### -బీటీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

### -బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**గుడిహత్నూర్, నవంబర్ 24, (ప్రజా జ్యోతి):** గుడిహత్నూర్ మండలంలోని లింగా పూర్ గ్రామ చిరకాల వాంఛ అయిన గుడిహత్నూర్ నుంచి లింగా పూర్ బిటి రోడ్డు నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అ నిల్ జాదవ్ సహకారంతో రూ. 3 కోట్ల 55 లక్షలు మంజూరు చే యించి సోమవారం వారి కళను సాకారం చేసి భూమి పూజ చేసి పనులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్యే అని ల్ జాదవ్ కి గ్రామస్తులు ఘనం గా స్వాగతం పలికారు. రోడ్డు మంజూరు చేసి పనులను ప్రా రంభించినందుకు రత్న సాన్వి సొసైటీ ద్వారా ఎమ్మెల్యేకి స న్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మా ట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని విడతల వారీగా గ్రామాల అభివృద్ధి చేపడతా నని అన్నారు.

# ఉపాధ్యాయుని విద్యార్థి జీవిత మార్గదర్శకులు

### పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మార్మాట

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయులే విద్యార్థి జీవి త మార్గదర్శకులు అని ఐటిడి ఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజు మర్మాట్ అన్నారు. ఉపాధ్యా యులే విద్యార్థి జీవిత మార్గ దర్శకులని ప్రతి విద్యార్థి యొ క్క భవిష్యత్తును తీర్చిదిద్దే మహా క్రతువును ఉపాధ్యా యులే నిర్వహిస్తారని అందు




కుగాను ఉపాధ్యాయులు నిరంతరం తమను తాము లక్ష్యాలు ఏర్పాటు చేసి తమ నైపుణ్యాలను మెరుగుపరు స్తూ నాణ్యమైన విద్యను అం దించాలన్నారు సోమవారం పి.ఎం.ఆర్. కాంప్లెక్స్ లో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ గిరిజన విద్యార్థు లకు నాణ్యమైన విద్యను అం దించుటకు విద్యార్థులకు ప్ర త్యేక ప్రణాళికతో ముందుకెళ్లా లని అన్నారు, ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, జిల్లాల ప్ర ధానోపాధ్యాయులు, జీవశాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్ర మాన్ని ప్రారంభించిన అనంత రం ప్రాజెక్టు అధికారి మాట్లాడు తూ ఉపాధ్యాయ శిక్షణ తరగ తులు లోగో, ఉపాధ్యాయ కర దీపికలను డిప్యూటీ డైరెక్టర్ అంబాజీ తో కలిసి ఆవిష్కరిం చారు, అన్ని కేటగిరీలో ఉపా ద్యాయులు విడతల వారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఏసీ ఎం ఓ జగన్, టి దేవరావు,ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లు పాల్గొ న్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో ఒకవైపు హర్షం









**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 24, (ప్రజా జ్యోతి):** గత కొంతకాలంగా పెండింగ్ లో ఉన్న డిసిసి అధ్యక్షులు నియా మకం ప్రక్రియను అధిష్టానం పూర్తి చేసింది. అనేకమంది నా యకులు పోటీ పడ్డ ఈ పదవు ల కోసం ఇక పోటీకి తావు లే కుండా, పైరవీలకు ప్రయత్నా లకు ఫుల్ స్టాప్ పెట్టే విధంగా అధిష్టానం అధ్యక్షుల నియా మకం చేపట్టింది. సుదీర్ఘ కాలం పాటు ఉమ్మడి జిల్లాలో అధి ష్టానం పెద్దలు పూర్తిస్థాయిలో విచారణ జరిపి, పలు సార్లు పరిశీలకులను పంపి పరిశీలిం చి, సమీక్షలు జరిపి,ఆశా వా హుల నుండి దరఖాస్తులను స్వీకరించి ఈ అధ్యక్షుల నియా మకం చేపట్టింది. అనేకమంది ఈ అధ్యక్ష పీఠాల కోసం పోటీ పడ్డారు. అయితే ఉమ్మడి ఆది లాబాద్ జిల్లాలోని నాలుగు డీ సీసీల కు అధ్యక్షులను నియ మించింది. ఆదిలాబాద్ కు నరేష్ జాదవ్, నిర్మల్ కు ఎమ్మె ల్యే వేద్మ బొజ్జు పటేల్, కొమ రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు ఆత్రం సుగుణక్క, మంచిర్యాల జిల్లాకు రఘునాథ్ రెడ్డిలను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే వీరంతా కొత్త వారు కావడంతో వారికి పార్టీని ఎలా ముందుకు తీసుకువెళ్లా లో అంతగా అవగాహన లేదని కార్యకర్తల్లో, నాయకుల్లో గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇం దులో ఒకే ఒక ఆదిలాబాద్ కు చెందిన నరేష్ జాదవ్ మాత్రం ఏఐసిసి లో, పిసిసి లో సభ్యు లుగా పలుమార్లు నియమించ బడ్డారు. ఈ యనకు గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చే సిన అనుభవం కూడా ఉంది. నాయకులను, కార్యకర్తలను కలుపుకుపోయే తత్వం ఉన్న ప్పటికీ ఆ పార్టీలోని సీనియర్ నాయకులలో, కార్యకర్తల్లో తీ వ్ర అసంతృప్తి వ్యక్తం అవుతూ నే ఉంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న నాలుగు డీసీసీ పదవులకు మూడు జిల్లాలను గిరిజనులకు కేటాయించడం పట్ల గిరిజనేతరులు అసంతృ ప్తి వ్యక్తం అవుతుంది. అదిలా బాద్, నిర్మల్, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు గిరిజ నులకు డిసిసి పదవులను కట్ట బెట్టారు. ఒకే ఒక్క స్థానంలో గి రిజనేతరుడికి కట్టబెట్టారు. ఎ న్నో ఆశలు పెట్టుకుని గత కొం తకాలం నుంచి అనేకమంది గిరిజనేతర నాయకులు, సీని యర్లు డిసిసి అధ్యక్ష పదవుల కోసం పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి అధ్యక్ష ప దవులు కట్టపెట్టడం పట్ల సీని యర్లు అసంతృప్తిని వ్యక్తం చే స్తున్నారు. స్థానిక సంస్థల ఎన్ని కల నేపథ్యంలో ఈ డిసిసి పద వుల ప్రక్రియను అధిష్టానం పూ ర్తి చేసింది. అయితే స్థానిక సం స్థల ఎన్నికల ముందు కార్యక ర్తల్లో సంతృప్తిని నింపిందని పే ర్కొనవచ్చు. కాంగ్రెస్ పార్టీకి ఈ స్థానిక సంస్థల ఎన్నికలు ఒక సవాల్ గానే మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీనియర్లు అంతగా స్థానిక సంస్థల ఎన్ని కల్లో పార్టీకి దూరంగా ఉండే అ వకాశాలు మెండుగా కనిపిస్తు న్నట్లు పరిశీలకులు భావిస్తు న్నారు. అదిలాబాద్, నిర్మల్ ఆసిఫాబాద్ మూడు జిల్లా ల లో ఏదో ఒకటి బీసీలకు లేదా జనరల్ లకు కేటాయించి నట్ల యితే అంతగా అసంతృప్తి ఉం డేది కాదని పరిశీలకులు భావి స్తున్నారు. ఈ మూడు జిల్లా లలో గిరిజనులు, గిరిజనేత రులు అధికంగానే ఉన్నప్పటికీ మూడు పదవులు కూడా గిరి జనులకే కేటాయించడం పట్ల సీనియర్ నాయకులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా మరోసారి పరి శీలించి డిసిసి అధ్యక్షుల ని యామకం చేపట్టాలని, సమ ర్థులకు ఇవ్వాలని పరిశీలకులు భావిస్తున్నారు.

**నూతన అధ్యక్షులకు సన్మానం**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో నూతన డిసిసిలకు అధ్యక్షు లను నియమించిన నేపథ్యం లో వారికి పెద్ద ఎత్తున సన్మా నాలు చేపట్టారు. ఆదివారం జిల్లాలో పెద్ద ఎత్తున కార్యకర్త లు నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సన్మానించారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 24 , (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో అంది న దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరి ష్కరించే విధంగా చర్యలు తీ సుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ పరి పాలన అధికారి దామోదర స్వామి అన్నారు. సోమవారం ఐటిడిఏ సమావేశ మందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్య లపై అర్జీదారుల నుండి దర ఖాస్తులు స్వీకరించారు. మంచి ర్యాల మండలం కన్నపూర్ పాల్ గ్రామానికి చెందిన శంకర్ తనకు బొలెరో వాహనం మం జూరు కోరుతూ అర్జీ సమర్పిం చారు. ఊఉట్నూర్ మండలం సాకేరా గ్రామానికి చెందిన పద్మావతి తనకు ఏదైనా ఆశ్రమ పాఠశాలలో వర్కర్ ఉద్యోగం ఇపించమని కోరుతూ అర్జీ సమర్పించారు. తలమడుగు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రాజు తనకు కిరాణా లోన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మం జూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరిం చాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా పరిపాలన అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోసం పల్లెలో ఎన్నికల నిర్వహణపై అవగాహన

### ఎస్సై రాహుల్ గైక్వాడ్




**ఖానాపూర్ నవంబర్ 24( ప్రజా జ్యోతి )** రానున్న స్థానిక సర్పంచ్ వార్డు సభ్యుల ప్రజాప్రతినిదుల ఎన్నికల్లో ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో సమర్ధవంతంగా నిర్వహణకు సహకరించాలని ఎస్సై రాహుల్ గైక్వాడ్ సోమవారం సాయంత్రం మండలంలోని గోసం పల్లి గ్రామంలో ప్రజలతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు సక్రమమైన పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకోవాలని పోలీస్ ప్రభుత్వ చట్టబద్ధంగా ప్రజలు సహకరించాలని కోరారు

## బాధనకుర్తి దత్తాత్రేయ స్వామి ఉత్సవాలు





**ఖానాపూర్ నవంబర్ 24 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలం లోని గోదావరి నది తీరాన అతి పురాతనమైన ఉత్తర వాహిని ప్రాంతంలో గల బాదనకుర్తి గ్రామంలో శ్రీ శ్రీ దత్తాత్రేయ స్వామి ఉత్సవాల ప్రారంభంలో భాగంగా దత్తాత్రేయ స్వామి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ,నాయకులు,కుల పెద్దలు దత్తాత్రేయ దీక్షపరులు మహిళా మణులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నేడు మంగళవారం రోజున దత్తాత్రేయ స్వామి జాతర మహోత్సవం లో పూజ, హవనము యజ్ఞ హోమాదులతో పాటు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం ఒంటి గంటలకు నిర్వహించబడు తుందని భక్త మహాశయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ కమిటీ కోరింది ఈ సందర్భంగా దత్త పాదుకల అభిషేకము ఉత్సాహ విగ్రహ పంచామృత అభిషేకంతో పాటు స్వామివారి పల్లకి సేవ సాయంత్రం ఘనంగా జరిగింది

## అభివృద్ధి పనులు త్వరితగతి న పూర్తి చేయాలి

### -మంత్రి జూపల్లి కృష్ణారావు



**ఆ ది లా బా ద్ బ్యూరో, నవంబర్ 24, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బోథ్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప లు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశారు. సో నాల మండల కేంద్రంలో రూ. 3.55 కోట్ల రూపాయల ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధులతో, గుడి హ త్నూర్ నుండి లింగనాపూర్ మీదుగా మంకాపూర్ వరకు బిటి రోడ్డు, రూ. 93.6 లక్షలతో సోనాల మండల కేంద్రంలో సీ సీ రోడ్డు నిర్మాణా పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు శం కుస్థాపన చేశారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఎంపీ గో డం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఎస్పీ అఖిల్ మహాజ న్, స్థానిక సంస్థల అదనపు క లెక్టర్ రాజేశ్వర్, పిఓ ఐటిడిఏ యువరాజ్ మర్మాట్, పంచా యతీ రాజ్ ఈఈ శివరాం, ఆర్డీ ఓ స్రవంతి, అధికారులు, గ్రామ స్తులు పాల్గొన్నా రు.

# విద్యార్థులు ఫుల్.. ఉపాధ్యాయులు నిల్

**-నిర్లక్ష్యపు నీడలో సోనాల ప్రాథమిక పాఠశాల**
**-వెక్కిరిస్తున్న ఉపాధ్యాయుల కొరత**
**-ప్రభుత్వ పాఠశాలలపై సర్కారు చిన్నచూపే!**
**-బాలల బాట భవిష్యత్తుకు భరోసా ఏది?**
**-గొప్పలు కాదు గోడు గోస వినండి**
**-విద్యాహక్కు నిబంధనకు నీళ్లు**



**బోథ్, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నామని పదేపదే గొప్పలు చెబుతున్నాయి. అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామని నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, చెబుతున్న దానికి పరిస్థితులు విరుద్ధంగా తయారై దర్శనమిస్తున్నాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేక అనేక పాఠశాలలు కొట్టుమిట్టాడుతున్నాయి. ఇటువంటి విషయాలకు సజీవ సాక్ష్యంగా సోనాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కొరత స్పష్టంగా కనిపిస్తుంది. విద్య సంవత్సరం ప్రారంభంలో ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ తో కలిపి మొత్తంగా నలుగురు ఉపాధ్యాయులు ఉన్న పాఠశాల ప్రస్తుతం 126 మంది విద్యార్థుల సంఖ్యకు ఇద్దరు ఉపాధ్యాయులు బోధించాల్సిన పరిస్థితి. ఒక ఉపాధ్యాయురాలు ప్రమోషన్ లో భాగంగా వెళ్లగా మరొకరిని ఎడ్యుకేషన్ టీచర్ ను ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి డిప్యూటేషన్ పై పంపించగా ప్రస్తుతం ఇద్దరు ఉపాధ్యాయులతో బోధనలతో నెట్టుకొస్తున్నారు. ఇదిలా ఉండగా ఒకవేళ అత్యవసరంగా ఒకరు సెలవు పెడితే ఒక్కరితో మాత్రమే 126 మంది విద్యార్థులకు విద్యాభ్యాసం ఎలా చేయాలో అర్థం కాక సతమతమవుతున్నారు అధికారులు డిప్యూటేషన్ రద్దుచేసి స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ను ఈ స్కూల్ కి పంపి, మరోక టీచర్ ని కూడా ఏర్పాటు చేసేలా దృష్టి సారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులుగా ఎంపికైన ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు సన్మానం



**ఖానాపూర్ నవంబర్ 24(ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన ఖానాపూర్ శాసనసభ్యులు వెద్మ బొజ్జో పటేల్ ను ఖానాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ యువ న్యాయవాది వినయ్ కుమార్ శాలవా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఖానాపూర్ పట్టణంలో ప్రారంభించిన రోడ్డు వెడల్పు పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా స్వచ్ఛందంగా సహకరిస్తామని కల్వకుంట్ల నారాయణ అన్నారు పట్టణ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలనిఅన్నారు పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

## ఉద్యాన విద్యార్థులకు రైతు సమస్యలపై అవగాహన ఉండాలి



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 24, (ప్రజా జ్యోతి):** ఉద్యాన కోర్సులు చదువుతు న్న యువతీ, యువకులకు వి విధ ఉద్యాన పంటల సాగులో రైతులు ఎదుర్కొంటున్న సమ స్యలపై అవగాహన కలిగి ఉం డాలని ఐటిడిఏ ఉట్నూర్ హా ర్టికల్చర్ ఆఫీసర్ గుడిమళ్ల సం దీప్ కుమార్ అన్నారు. సోమ వారం నాడు ఆదిలాబాద్ ప ట్టణం దస్నాపూర్ లోని హార్టి క ల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువు పూర్తి చేసుకున్న వి ద్యార్థులకు ఏర్పాటుచేసిన వీ డ్కోలు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మా ట్లాడారు. వృత్తి పరమైన నైపు ణ్యం కలిగి ఉండాలని, విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని, భ విష్యత్తు లో రైతులకు ఉప యోగ పడే శాస్త్రావేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు.గత సంవత్సరం ఉద్యాన పాలిటె క్నిక్ రెండవ సంవత్సరం చదు వుతున్న విద్యార్థినులకు ఉ ట్నూర్ లోని ఐటిడిఏ ఉద్యాన నర్సరీలో వివిధ రకాల పంటల సాగు విధానాలపై అవగాహన కల్పించామని తెలిపారు.గత సంవత్సరం ఐటీడీఏ ఉట్నూర్ ఉద్యాన నర్సరీ లో ఇంటర్న్ షి ప్ చేసిన విద్యార్థులకు సర్టిఫి కెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పాలి టెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మురళి, కళాశాల సి బ్బంది సి.అశ్విని,ఎం.చాణక్య, డి.అశ్విని, మొదటి రెండవ సంవత్సర ఉద్యాన పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన పంచముఖి హనుమాన్ ప్రాణ ప్రతిష్ట





**ఖానాపూర్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ పట్టణంలో ఆదివారం ఉదయం పట్టాహాసంగా శ్రీశ్రీశ్రీ పంచముఖ హనుమాన్ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం వేదమంత్రాలు యగ్నాలు హోమాలతో పాటు మహా అన్నదానం వేలాదిమంది భక్తుల మధ్య ముగిసింది ఈ కార్యక్రమంలో పంచముఖ ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ డాక్టర్ రామ్ నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు సక్కారం శ్రీనివాస్ కల్వకుంట్ల నారాయణ.మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి శ్రీనివాస్ సింగ్ ప్రవీణ్,జోగురాజెశ్వర్ హనుమాన్ గురుస్వామి పెరుక గంగాధర్ విడిసి అధ్యక్షులు బిసి రాజన్న రాచమల్ల మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ లక్ష్మీనారాయణ భవాని రాజేశ్వర్ కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో సాంప్రదాయ సిద్ధంగా ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ బృందం చే శుక్రవారం గావించారు అనంతరం జరిగిన హావన యజ్ఞ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లాడి వెంకటేశ్వర్లు తోట హనుమంతు ఎడ్ల రాజేశ్వర్ తుమ్మనపల్లి లక్ష్మణ్ దంపతులచే యజ్ఞ కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు శని ఆదివారాలపాటు విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది ఆధ్యాత్మిక చింతనతో చౌరస్తాలోని పంచముఖ హనుమాన్ అటవీ ప్రాంతమంతా హనుమాన్ రామనామ స్మరణతో పాటు ప్రత్యేక పూజస్మరణతో మారు మోగింది పంచముఖ హనుమాన్ ఆలయ ప్రతిష్ట ప్రాంగణంలో హనుమాన్ను దర్శించుకున్న స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్, బి ఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ ఇన్చార్జి జాన్సన్ నాయక్ మాజీ మార్కెట్ చైర్మన్ లు సక్కారం శ్రీనివాస్ కల్వకుంట్ల నారాయణ తో పాటు పలువురు ప్రముఖులను పట్టు వస్త్రాలతో ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు సోమవారం నుంచి నిత్య పూజలు యధావిధిగా నిర్వహించాలని వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ జగ్గయ్యపేట వాస్తవ్యులు యజుర్వేద ప్రవీణ స్మార్త విశిష్ట క్రమాంత స్వాధ్యాయ భాష్యంత విధ్వంసులు జాగర్లపూడి వీరభద్ర శర్మలు తెలిపారు.

# దళిత రైతుకు న్యాయం జరిగేనా?

**సోన్, ( ప్రజా జ్యోతి ) నవంబర్24:** సోన్ మండలంలోని సిద్దులకుంట గ్రామానికిచెందిన గంగారాం అనే దళితరైతుకు సర్వే నంబర్లలో 420/102,420/45/2, 420/92/1 భూమి ఉంది. గతకొన్ని రోజుల దళితుడనైన తనను కొందరు అగ్రవర్ణాల పెద్దమనుషులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతుగంగారాం కథనం ప్రకారం.. గంగారాంకుగత ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ లో భూమి కోల్పోయినందున



దానికి బదులు సిద్ధిలకుంట శివారులోని భూమిని ప్రభుత్వం కేటాయించింది.భూమి తనది కాదని కొందరు కుట్ర పన్ని అగ్రకులాలకు చెందిన వారు ఇబ్బం దులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. స్వంత భూమిలో ఏ పని చేసినా అడ్డుపడుతూ కావాలనే అగ్రకులాల నాయకులు కుట్ర చేస్తున్నారని, దళితుడికి భూమి ఎందుకని, భూమి ఎక్కువఉందని, భూమి గ్రామానిదని గ్రామ బహిష్కరణచేస్తూ నానా ఇబ్బందులు పెడుతున్నారని,భాదితుడు వాపోయాడు. న్యాయ స్థానం ఇచ్చినతీర్పును సైతం లెక్కచేయకుండా కరెంటుస్తంబాలు వేసు కుంటే అడ్డుపడుతుండగా,పోలీసు బందోబస్తు నిర్వహించినప్పటికీ ఫలితంలేకుండా పోయిం దని తెలిపాడు. విద్యుత్ అధికారులు అగ్రకులాల నాయకులకు భయపడిఎలాంటి చర్యలు తీసు కోవడంలేదని జిల్లాకలెక్టర్ జోక్యం చేసుకొని తన కు న్యాయంచేయాలని భాదిత రైతు కోరుతున్నాడు.

## కడ్తాల్ గ్రామంలో దొంగల బీభత్సం



**సోన్, నవంబర్ 24(ప్రజా జ్యోతి):** సోన్ మండలం కడ్తాల్ గ్రామం లో ముగ్గురు ఇళ్లలోకి దొంగలు చొరబడి నగదు,వస్తువులు, డబ్బులు అపహరించారు. ఎస్సీ కాలనీలోని కార పాకాల మోహన్, గడ్చంద నర్సవ్వ, పగడపు శ్రీకాంత్ వీరు లేని సమయం చూసి వీరి ఇండ్లకు తాళాలు వేసిన వి టార్గెట్ చేసి ఇళ్ల తాళాలు పగలగొట్టి దొంగలు దోపిడీకి పాల్పడ్డారు. ఆదివారం తెల్లవారుజామున ఈ విషయం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు విచారణ చేపట్టారు. దొంగలు కాలనీలోని మరికొన్ని ఇండ్ల తలుపులకు గడియలు పెట్టి అక్కడి నుండి పారిపోయారు.

## తర్లపాడులో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన ఎంపీఓ రత్నాకర్ రావు



**ఖానాపూర్ నవంబర్ 24( ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను మండల పరిషత్ అధికారి చిట్యాల రత్నాకర్ రావు సోమవారం పరిశీలించారు గ్రామాల్లో గల లబ్ధిదారులు అంతా ఇండ్లను త్వరగా పూర్తిచేసుకుని బిల్లు తీసుకోవాలని కోరారు

# విలీనం ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలి







**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 24, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ మున్సిపాలిటీలో ఇటీవల విలీనమైన పలు గ్రా మ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని ఎ మ్మెల్యే పాయల్ శంకర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణా రావు కోరారు. సోమవారం ఆదిలాబాద్ లోని అనుకుంటా గ్రామంలో ఇందిరమ్మ జిల్లా గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి జూపల్లి, ఎంపీ గోడం నగేష్ తో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు కలిసి ఇందిర మ్మ గృహప్రవేశం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ అనుకుంటా గ్రామం ఓ చైతన్యవంతమైన గ్రామమని మున్సిపాలిటీలో విలీనం అ యితే అభివృద్ధి జరుగు తుం దని ప్రజలు ఆశపడ్డారని, అం దుచేతనే విలీన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. గతంలో దేశ ప్రధాని, రాష్ట్ర ముఖ్యమంత్రిని ఒకే వేదికపై కూర్చోబెట్టి వెనుకబడ్డ ఆది లాబాద్ అభివృద్ధికి కృషి చే యాలని వారిని కోరినట్లు ఎ మ్మెల్యే గుర్తు చేశారు. అను కుంటా, బంగారు కూడా గ్రా మానికి ఇప్పటికే 90 లక్షల నిధులతో పాటు ఇటీవల మరో 61 లక్షల నిధులు మంజూర య్యాయని దీనికి ముఖ్యమం త్రి, ఇంచార్జ్ మంత్రి గా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వి ధంగా కేంద్ర ప్రభుత్వం ఎంపీ కృషి వల్ల ఆదిలాబాద్ కు ఎ యిర్పోర్ట్ మంజూరు చేసిందని, ఎయిర్పోర్ట్ రాకతో మరింత అ భివృద్ధి చెందే అవకాశము ఉందని పేర్కొన్నారు. ఈ కా ర్యక్రమంలో పలువు బిజెపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా బీసీలకు డిసిసి పీఠం దక్కక పోవడం సోచనీయం



**లక్ష్మణ చాంద, నవంబర్ 24 (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నూతనంగా నియమించిన కాంగ్రెస్ డిసిసి నియామకాలలో నిర్మల్ జిల్లాలో అధిక జనాభా ఉన్న బీసీలకు డిసిసి పదవి దక్కక పోవడం జిల్లా కాంగ్రెస్ వర్గాలను కలవర పెట్టిందని లక్ష్మణ చాందా మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు ఓస రాజేశ్వర్ సోమవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమైన పదవులు ఏవైనా వచ్చినప్పుడు బీసీ జనాభాను దృష్టిలో ఉంచుకొని నిర్మల్ జిల్లాకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వం ను కోరారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 రిజర్వేషన్ల ప్రక్రియ పు నః పరిశీలన -కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 24, (ప్రజా జ్యోతి) :**
జిల్లాలో గ్రామపంచాయతీ ఎ న్నికల రిజర్వేషన్ల ప్రక్రియను రాజ్యాంగ నిబంధనలు, తెలం గాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం, జనాభా ప్రాతిపదిక, బి. సి. డెడికేషన్ కమిషన్ నివేది కలను పరిగణలోకి తీసుకొని పునఃపరిశీలించినట్లు జిల్లా క లెక్టర్ రాజర్షి షా ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేష న్ల విషయంలో వారి జనాభా కన్నా తక్కువగా రిజర్వేషన్లు ఉండకూడదని, అదే సమ యంలో మొత్తం రిజర్వేషన్లు 50 శాతాన్ని మించకూడదని ఆయన స్పష్టం చేశారు. జిల్లా లోని 473 గ్రామపంచా యతీ లు 3,870 వార్డు సభ్యుల స్థా నాలకు ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న నియమావళి ఆధా రంగా రిజర్వేషన్ ప్రక్రియ పునః పరిశీలన పూర్తి చేసినట్లు తెలి పారు. అలాగే కొన్ని నమూనా రిజర్వేషన్ లలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన రిజ ర్వేషన్ లు 50 శాతం పరిమితి ని మించేందుకు అవకాశం ఉ న్నందున, ఆ స్థానాల్లో వెనుక బడిన తరగతుల (బిసి) రిజ ర్వేషన్లు కేటాయించలేని పరి స్థితి ఏర్పడిందని వివరించా రు. తదుపరి రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనలు, ఆదేశాల మేరకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలి పారు.

## కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు బీజేపీలో చేరిక



**సారంగాపూర్, నవంబర్ 24,ప్రజా జ్యోతి:** బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి పలువురు నాయకులు భారతీయ జనతా పార్టీ లో చేరారు. వీరిలో పెండల్దరి గ్రామ బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ సిదం గంగారాం, కాంగ్రెస్ పార్టీకి చెందిన %ూవీజ% డైరెక్టర్ ఆత్రం నాగ రావ్, ముఖ్య నాయకులు ఆనంద్ రావ్, సోనే రావ్, లింగాపూర్ గ్రామానికి చెందిన గంగాధాస్, నవీన్, ఇప్పచెల్మ గ్రామానికి చెందిన గణేష్, దేవ్ రావ్, తులసి రామ్, రాజేష్, లక్ష్మీపూర్ కు చెందిన జంగు పటేల్ లు బీజేపీ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి, తాజా మాజీ ఎంపీటీసీ నారాయణ, నాయకులు సతీష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి మంగళం పాడుతున్న అధికారులు

**మంచిర్యాలరూరల్ నవంబర్ 24(ప్రజాజ్యోతి):** జిల్లా పరిధిలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి సమావేశాలు సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఇటీవల స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా%ొ% కొన్ని మండలాల్లో అధికారులు సమావేశాలకు హాజరుకాకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. ముఖ్యంగా మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో నగరపాలక సంస్థ కమిషనర్ తో పాటుగా టౌన్ ఎస్ హెచ్ ఓ ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరవుతున్నట్లు సమాచారం. వీరి బాటలోనే నస్పూర్ తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తో పాటుగా నగరపాలక సంస్థ కమిషనర్ లేదా ఆయన స్థానంలో డిప్యూటీ కమిషనర్ అయిన హాజరు కావలసి ఉండగా గైర్హాజరవుతున్నట్లు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్,టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంది. ప్రజల నుండి అందే ఫిర్యాదులు, దరఖాస్తులను వెంటనే స్వీకరించి పరిష్కారం చూపేందుకు ఈ వేదికను ప్రభుత్వం ప్రవేశపెట్టింది.అయితే మనుగడలో ఉన్న నిబంధనలు,ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఉన్నప్పటికీ%ొ% కొన్ని మండలాల్లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్,టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ ప్రజావాణి సమావేశాలకు తరచుగా గైర్హాజరు అవుతున్నట్లు సమాచారం. దీంతో ప్రజలు తమ సమస్యలను సంబంధిత శాఖాధికారులకు నేరుగా వివరించే అవకాశం కోల్పోతున్నారు.ప్రజలకు నేరుగా వినిపించే ఈ ప్రజావాణి మహత్తర కార్యక్రమాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయడం ప్రజా వేదిక యొక్క అసలు ఉద్దేశాన్ని దెబ్బతీస్తుందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఫిర్యాదులు చెప్పుకోడానికి వచ్చిన ప్రజలు గంటల తరబడి ఎదురు చూసి నిరాశతో వెళ్లిపోతున్న పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరిత పరిష్కారం చేసే లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ వేదిక పట్ల అధికారులు నిరాసక్తత చూపడం విచారకరం. ప్రజలు%-%పాలన మధ్య వారధిగా ఉండాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు ఇలా నిర్లక్ష్యం చేయడం బాధాకరం.అధికారుల గైర్హాజరుపై ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా, ప్రజావాణి సమావేశాలు సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ మరింత కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

# బీసీలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**జన్నారం,నవంబర్24(ప్రజాజ్యోతి):** తెలంగాణ ప్రభుత్వం బీసీలకు హామీ ఇచ్చిన 42% రిజర్వేషన్ అమలు చేయకుండానే ఎన్నికలకు వెళ్లడం ఎంతవరకు సమంజసమని,ఎన్నికలకు వెళ్లడం బీసీలను మోసం చేసినట్లేనని సోమవారం రోజున మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూస్తున్నాయని విమర్శించారు. జన్నారం మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉన్నాయని, అందులో కేవలం రెండు మాత్రమే చిన్న గ్రామపంచాయతీలైన చింతలపల్లి, బాదంపెల్లి గ్రామాలను బీసీలకు కేటాయించడం సమంజసం కాదని ఆవేదన వ్యక్తంచేశారు. మండలంలో బీసీలకు 7 సర్పంచ్ స్థానాలను కేటాయించాలని ఈ రోజు ఎంపీడీవో ఉమర్ షరీఫ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, అది మా పరిధిలో లేదని చెప్పడంతో ప్రధాన రహదారిపై రాస్తారోకోకు చేపట్టామని తెలిపారు. రాస్తారోకో చేపట్టడంతో రహదారికి ఇరువైపులా వాహన రాకపోకలు నిలిచిపోయాయి స్థానిక పోలీసులు అక్కడికి వచ్చి వారిని సముదాయించి రాస్తారోకో విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు కాసెట్టి లక్ష్మణ్, బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, కో కన్వీనర్ కడార్ల నర్సయ్య , మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, మాజీ ఎంపిటిసి కొంతం శంకరయ్య, పొనకల్ మాజీ ఉపసర్పంచ్ బిసి మంచిర్యాల జిల్లా కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి రాగుల శంకర్ , మోకు దెబ్బ మంచిర్యాల డివిజన్ అధ్యక్షుడు ఒల్లాల నర్సా గౌడ్, ఖానాపూర్ నియోజకవర్గ కో కన్వీనర్ ఆంధ్ర పురుషోత్తం, మండల బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సంద గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ సుతారి వినయ్, పూసల సంఘం మాజీ అధ్యక్షుడు గుడ్ల రాజన్న, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు లెక్కల మల్లయ్య, ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు గోపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వం తప్పుల తడకగా

# బీసీ రిజర్వేషన్‌లను కేటాయించింది



**మంచిర్యాల ,24,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర ప్రభుత్వం తప్పుల తడకగా బీసీ రిజర్వేషన్ లను కేటాయించి మరొకసారి బీసీ లకు అన్యాయం చేసిందని మంచిర్యా జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ ఆరోపించారు . ఈ సందర్భంగా రిజర్వేషన్లను సవరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు నగునూరీ వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుల తడకగా రిజర్వేషన్లు ఇవ్వడాన్ని ఆయన తప్పు పట్టారు. మంచిర్యాల జిల్లాలో 306 సర్పంచ్ స్థానాలు ఉంటే కేవలం 21 స్థానాలు మాత్రమే బీసీలకు కేటాయించారని, గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్ ఇస్తామని జీవో ఇచ్చి బీసీలను నయవంచనకు గురి చేసిందన్నారు. బీసీల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. సర్పంచ్ , ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తామని చెప్పి బీసీ లు ఎక్కువగా ఉండే గ్రామాల్లో కేవలం ఏడు శాతం కేటాయించి బీసీల పట్ల పక్షపాత వైఖరి చూపించిందని విమర్శించారు . బీసీలను ఈ ప్రభుత్వం బిచ్చగాళ్ళలా చూస్తుందని ఆయన మండిపడ్డారు. కోటపల్లి మండలంలో భీమారం మండలంలో 50 శాతం ఓసీలకు రిజర్వేషన్ చేసి ఒక్కటి కూడా బీసీల కేటాయించలేదని, చెన్నూరు లో రెండు స్థానాలు కేటాయించి బిచ్చగాల్లలా బీసీ లను చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన బీసీ డిక్లేషన్ హామీని 42 శాతం రిజర్వేషన్ హామీని విస్మరించి ప్రభుత్వం బీసీల ఆత్మగౌరవాన్నీ దెబ్బతీసిందని, కేవలం ఏడు శాతం రిజర్వేషన్ మంచిర్యాల జిల్లాలో అమలు చేయడం పట్ల బీసీల ఆత్మగౌరవని దెబ్బతీయడమే అని అన్నారు. తక్షణమే రిజర్వేషన్ల అంశాన్ని పునరాలోచించి బీసీలకు గతంలో ఉన్న మాదిరిగా చట్టబద్ధంగా కనీసం 22 శాతం రిజర్వేషన్ లను జిల్లాలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. బిజెపి నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూ ర్తి, జిల్లా ఉపాధ్యక్షులు జోగుల శ్రీదేవి, పబ్బతినేని కమలాకర్ రావ్, కోటపల్లి మాజీ ఎంపీపీ మంత్రి రామయ్య, నాగేశ్వర్ రావు, మంచిర్యాల కార్పొరేషన్ వివిధ జోన్ల అధ్యక్షులు, రాజు కుమార్ పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు మరింత వేగం!సులభం!



**మంచిర్యాలరూరల్ నవంబర్ 24 (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రజలు వారి వ్యక్తిగత ఆధార్ కార్డులోని వివరాల తప్పులను సరిదిద్దుకోవడానికి ముఖ్యంగా కార్పొరేషన్ కార్యాలయంలోని ఆధార్ సేవా కేంద్రం వద్ద గంటల తరబడి క్యూ లైన్ లలో వేచి చూసి వెను తిరుగుతున్న పరిస్థితులు అనేకం.సామాన్య ప్రజలకు ఆధార్ సేవ కేంద్రాలు మరింత అవసరమని భావించిన ప్రభుత్వం మరిన్ని ఆధార్ సేవ కేంద్రాలను మంజూరు చేసింది.ఇందులో భాగంగానే నేడు మంచిర్యాల్ తహసీల్దార్ కార్యాలయంలో ఒక ఆధార్ సేవ కేంద్రాన్ని, జిల్లా పరిషత్ కార్యాలయంలో మరొక ఆధార్ సేవ కేంద్రం ని అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.ఈ సందర్భంగా ఆధార్ సేవ కేంద్రం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### ఖానాపూర్ డబల్ బెడ్ రూమ్‌లలో

## పూర్తిస్థాయిలో విచారణ జరపాలి

### - ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు



**ఖానాపూర్ నవంబర్ 24( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణంలో కొమరం భీమ్ చౌరస్తాలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కేటాయించిన ఇండ్లలో అనర్హులను తొలగించి, అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూములు ఇవ్వాలని సిపిఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ,ఎంసీపీఐ(యు), డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్మల్ కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు చాంబర్లో ఆర్డీవో రత్న కళ్యాణి మదనపు రెవెన్యూ కలెక్టర్ కిషోర్ కుమార్ సంబంధిత అధికారులు ఉన్నారు ఈ సందర్భంగా సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి అల్లెపు పీటర్లు మాట్లాడుతూ ఖానాపూర్ డబల్ బెడ్రూములలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇండ్లను కేటాయించారని గత కొన్ని నెలలుగా అధికారుల దృష్టికి రాతపూర్వకంగా ఫిర్యాదు సమర్పించి వ్యక్తిగతంగా కలిసి వివరించినప్పటికీ ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్న చందంగా నామమాత్రంగా సర్వే చేసి కొంత లిస్టు పెట్టి చేతులు దులుపుకున్నారు.తప్ప శాశ్వత పరిష్కారం చూయించలేదని మిగతా వాటిలో విచారణ జరపడంలో జాప్యం జరుగుతుందని, ఎప్పుడు పూర్తిస్థాయి లో విచారణ చేస్తారో ఇంకెంతకాలం గడుపుతారో అర్థం కాని పరిస్థితి నెలకొందని విమర్శించారు అర్హులైన పేదల కోసం కేటాయించిన ఇండ్లను వారికి చెందకుండా ఇతరులకు అవినీతికి పాల్పడి డబ్బులు తీసుకొని కేటాయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు స్పందించి సర్వేల పేరుతో కాలయాపన చేయకుండా తొందరలొనే పరిష్కారం చేసి నిరుపేదలైన అర్హులకుకేటాయించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం లింగన్న, తోటరాద, కమల, గౌస్, షాదుల్లా,తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు రావడంలో కలెక్టర్ కృషి అభినందనీయం

**నస్పూర్,నవంబర్ 24, ప్రజా జ్యోతి:** కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మహిళా సంఘాల సభ్యులతో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది

# గల్ఫ్ గోస " సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల అడ్వకేట్‌లు

**మంచిర్యాల ,24,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** గల్ఫ్ గోస మీటింగ్లో భాగంగా జగిత్యాల జిల్లాలో జరిగిన " గల్ఫ్ గోస " సమావేశం లో మంచిర్యాల వాసులైన తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళ కన్వీనర్ అడ్వకేట్ పేరం అలేఖ్య, రాష్ట్రీయ హిందూ పరిషత్ లీగల్ సెల్ అడ్వైజర్ అడ్వకేట్ కొట్టే నటేశ్వర్ లు కూడా పాల్గొన్నారు .ఎంతోమంది జగిత్యాల ,కోరుట్ల, మెట్టుపల్లి, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్, ధర్మారం తదితర ప్రాంతాల నుంఛి ప్రతి సంవత్సరం ఎంతోమంది గత కొన్ని సంవత్సరాల నుంఛి గల్ఫ్ కు వెళు తున్నారని ,వీరి సమస్యలు వర్ణాతీతమని



కాబట్టి వీరికి న్యాయం జరిగే విధంగా గల్ఫ్ బాధితుల సమస్యలు కొరకు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని మహిళ కన్వీనర్ అడ్వకేట్ పేరం అలేఖ్య , అడ్వకేట్ కొట్టే నటేశ్వర్ లు సోమవారం తెలిపారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరిని ఆర్థికంగా అలాగే వీరికి తెలంగాణ రాష్ట్రంలోనే ఉపాధి కల్పించే విధంగా ఉండాలని కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు . దీనిలో భాగంగా ఎంతో మంది గల్ఫ్ బాధితులు వారి సమస్యలను చెప్పుకుంటూ ఏడుస్తూ బాధపడుతూ వారి ఆవేదనను చెప్పుకున్నారన్నారు . ఇందులో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీరమల్ల ప్రకాష్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట సంజయ్, జర్నలిస్ట్ విట్టల్, అంబేద్కర్ ఎస్సీ సంఘం లీడర్ ఉమాదేవి, బిసి స్టేట్ , ఎస్సీ స్టేట్, ఎస్టీ స్టేట్ లీడర్లు కూడా పాల్గొన్నారన్నారు . రానున్న కాలంలో వీరికి చనిపోయిన కుటుంబానికి 5 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరడం జరిగిందని, అలాగే గల్ఫ్ బాధితులకు వారి కుటుంబాలకు విద్యా వైద్య ఆరోగ్య విషయాల్లో న్యాయం చేయాలని తీర్మానించి నట్లు తెలిపారు .

# ఎస్టిపిపి భద్రతా వ్యవస్థల పై సమగ్ర తనిఖీ

### సింగరేణి జిఎం (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ సందర్శన

**జైపూర్, నవంబర్ 24: (ప్రజా జ్యోతి):** జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ లో భద్రతా ఏర్పాట్లను మరింత ఆధునికరించేందుకు సింగరేణి జెనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) చందా లక్ష్మీనారాయణ సోమవారం పర్యటించారు, ప్లాంటుకు చేరుకున్న ఆయనకు జిఎం (పిసిఎస్ అండ్ ఓఅండ్ఎం) మదన్‌మోహన్ స్వాగతం పలికారు. తనిఖీలలో భాగంగా ప్లాంట్‌కు సంబంధించిన కీలక ప్రాంతాలను జిఎం సెక్యూరిటీ పరిశీలించగ మూడో యూనిట్ నిర్మాణం వేగంగా సాగుతున్న నేపథ్యంలో అక్కడి సెక్యూరిటీ ఏర్పాట్లు, పనుల దశలను సమీక్షించారు. మిథనాల్ ప్లాంట్, ఏరియా స్టోర్స్, ప్రస్తుతం పనిచేస్తున్న



సెక్యూరిటీ పోస్టులు వంటి విభాగాల్లో అధికారులతో కలిసి స్థితిగతులు తెలుసుకున్నారు. మూడో యూనిట్ కారణంగా ప్లాంట్‌కు వెళ్ళే రహదారిని తాత్కాలికంగా మళ్లించడంతో కార్మికుల కోసం ఏర్పాటు చేసిన కొత్త గేటును కూడా ఆయన పరిశీలించారు. కార్మికుల రాకపోకలు, మేటీరియల్ మూవ్‌మెంట్, వాహన పరిశీలన వంటి అంశాలను నిఘా దృష్టిలో పెట్టుకుని ఎలా నిర్వహిస్తున్నారో వివరణ కోరారు. ఈ సమావేశం లో నిర్వహించిన జిఎం సెక్యూరిటీ మాట్లాడుతూ ప్లాంట్ వంటి ప్రజావనరులు, భారీ స్థాయి యంత్రాంగం ఉన్న ప్రాంతాల్లో భద్రత విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉందని హెచ్చరించారు. సెక్యూరిటీ సిబ్బంది విధుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడో యూనిట్ సామాగ్రి లోడింగ్, అన్‌లోడింగ్ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు సెక్యూరిటీ పర్యవేక్షణలోనే జరగాలని ఆదేశించారు. అవసరం ఉన్న చోట కొత్త సెక్యూరిటీ పోస్టులను ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాలకు సూచించారు. 36 సంవత్సరాల సుదీర్ఘ సేవ అనంతరం ఈ నెల 30వ తేదీతో పదవీ విరమణకు సిద్ధమవుతున్న చందా లక్ష్మీనారాయణను సింగరేణి అధికారులు, ఉద్యోగులు శాలువాతో సన్మానించి మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) డి.కిరణ్ బాబు, డీజీఎం (వాటర్ సిస్టమ్) జనగామ శ్రీనివాస్, ఎస్వో టు ఈడి కే. వెంకటయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్లు కే.వి. శ్రీనివాస్, సుబ్బారావు, ఈఈ అరుణ్, సీనియర్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల ప్రక్రియ పున:పరిశీలన

### -కలెక్టర్ కుమార్‌దీపక్

**మంచిర్యాల ,24,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** రాజ్యాంగ నిబంధన, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ చట్టం, జనాభా ప్రాతిపదికన ప్రకారం ఎస్.సి., ఎస్.టి. రిజర్వేషన్ వారి జనాభా సంఖ్య కంటే తక్కువగా ఉండకూడదని, అదే విధంగా మొత్తం రిజర్వేషన్స్ 50 శాతానికి మించకూడదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికలు - 2025 సందర్భంలో బి.సి. డెడికేషన్ కమిషన్ నివేదిక ఆధారంగా జిల్లాలోని సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు రిజర్వేషన్ల ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందన్నా రు. జిల్లాలోని 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు ప్రభుత్వ ఉత్తర్వులలో పేర్కొన్న నియమావళి ప్రకారం రిజర్వేషన్ ప్రక్రియ పునః పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. భీమారం మండలంలో ఎస్.సి. 30.2 శాతం, ఎస్.టి. 20.15 శాతం (మొత్తం 50.35 శాతం) బి.సి. 0, కాసిపేట మండలంలో



ఎస్.సి. 21.06 శాతం, ఎస్.టి. 29.40 శాతం (మొత్తం 50.46 శాతం), బి.సి. 0, కోటపల్లి మండలంలో ఎస్.సి. 37.77 శాతం, ఎస్.టి. 9.63 శాతం (మొత్తం 47.4 శాతం) , బి.సి. 0, మందమర్రి మండలంలో ఎస్.సి. 33.41 శాతం, ఎస్.టి. 16.39 శాతం (మొత్తం 49.8 శాతం), బి.సి. 0, నెన్నెల మండలంలో ఎస్.సి. 29.96 శాతం, ఎస్.టి. 15.20 శాతం (మొత్తం 45.16 శాతం), బి.సి. 0, ప్రకారంగా నమూనా రిజర్వేషన్లలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు కేటాయించినట్లయితే నిబంధనల ప్రకారం 50 శాతం రిజర్వేషన్ దాటుతుందన్నారు . ఈ కారణంగా వెనుకబడిన తరగతులకు (బి.సి.లకు) రిజర్వేషన్ల కేటాయింపు జరగడం లేదని తెలిపారు

## ఆసిఫాబాద్ నూతన డీసీసీ అధ్యక్షురాలికి ఘనంగా సన్మానం



**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 24 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా నియమితులైన ఆత్రం సుగుణక్క సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావును ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. తరువాత ఇద్దరూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, కార్యకర్తల సమీకరణ, రాబోయే కార్యక్రమాల ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మండల స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూతనపై ఉంచిన విశ్వాసానికి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గన్నారు.

## అరెస్ట్ అయిన 26 మంది బెయిల్ పై విడుదల




**జన్నారం,నవంబర్24(ప్రజాజ్యోతి):** జన్నారం డివిజన్ ఇంధన పల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ లోని పాలగోరి శివారు అటవీ ప్రాంతంలో చెట్లు నరికి జైలుకు వెళ్లిన 26 మంది షరతులతో కూడిన బెయిల్ పై విడుదలయ్యారని ఇందునపల్లి ఎఫ్ఆర్ఓ లక్ష్మీనారాయణ తెలిపారు. వీరందరూ ప్రతి సోమవారం రేంజ్ కార్యాలయంలో హాజరుకావాలని,సాక్ష్యాలు మార్చరాదని, మరొకసారి ఈ ముద్దాయిలు ఎక్కడ చెట్లు నరికిన కోర్టుదిక్కన నేరం కింద బెయిల్ రద్దు అవుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు అనాధికార టేకు కలప ను వాడకూడదని, యూ.పీ.వీ.సీ, డబ్ల్యూ.పి.సి లాంటి రెడీమేడ్ దర్వాజాలు ,తలుపులు వాడుకోవాలని ఆయన తెలిపారు. అక్రమంగా కలప రవాణా చేసిన, నిలువ ఉంచిన చట్టరీత్యా కట్టిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ ల ను వెంటనే రద్దు చేయాలి

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ,ఏఐటీయూసీ



**మంచిర్యాల ,24,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు . సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మారుస్తూ శనివారం దేశవ్యాప్తంగా అమల్లోకి తెస్తున్నట్లు ప్రకటన విడుదల చేయడం పట్ల గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్టుమెంటు లలో ధర్నాలను నిర్వహించి అధికారులకు వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కే సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా లు మాట్లాడుతూ, కార్మికులు ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాలను మారుస్తూ కార్మికులకు అందాల్సిన అలవిన్సులను, మౌలిక సదుపాయాలను , తదితర సౌకర్యాలను కాలరాస్తూ పెట్టుబడిదారులకు అనుకూలంగా 12 గంటలకు పైగా పని చేయాలని కార్మికుల మీద 4 లేబర్ కోడ్ల రూపంలో పని గంటల ఒత్తిడికి తీసుకు వస్తున్న బిజెపి ప్రభుత్వ తీరుపట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దేశంలో దశాబ్దాల క్రితం అనేక పోరాటాలు చేసి సాధించిన హక్కులను కాలరాసేలా బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లను అమలులోకి తీసుకువస్తుందని, దీనివల్ల కార్మికులు అనేక హక్కులను కోల్పోనున్నారని వారు తెలిపారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను మార్చి నూతన లేబర్ కోడ్ లను తీసుకు వస్తున్నందున దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రధానంగా సమ్మె హక్కు కోల్పోవడం, గ్రాట్యుటీ చట్టం, బోనస్ చట్టం అలవెన్సులు, వర్క్ మన కాంపెన్సేషన్ వంటి అనేక హక్కులను కోల్పోతారన్నారు . కాబట్టి 4 లేబర్ కోడ్లను రద్దుచేసి పాత చట్టాల్ని కొనసాగించాలని, లేనిపక్షంలో గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని జేఏసీగా ఏర్పడి పోరాటాలను ఉధృక్తం చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.

## ఈసా కుటుంబానికి అండగా ఉంటాం

**-ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి..**



**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 24 ప్రజా జ్యోతి:** తాండూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా కుటుంబానికి తాము అందరం అండగా ఉంటామని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు ఈసా మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతోమరణించడంతో సోమవారం ఎమ్మెల్యే వారి స్వగృహానికి వెళ్లి ఈసా కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వారిని ఓదార్చి వారి మాతృమూర్తికి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. తన ఎమ్మెల్యే గెలుపు కోసం తాండూర్ మండలంలో ఈసా తన వంతు బాధ్యతగా కృషి చేయడం జరిగిందని వారి కుటుంబానికి వారి తల్లి మాతృమూర్తి మరణించడం బాధాకరమని అలాంటి మంచి మనిషికి తాను మాలో ఒక కుటుంబ సభ్యుడిగా వారిని చూసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## బాధిత కుటుంబానికి బీమా చెక్కు అందజేత



**లక్షెట్టిపేట, నవంబర్ 24(ప్రజాజ్యోతి):** ఉత్కూరుకు చెందిన ముస్క శంకర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండా వెంకటాపూర్ ఆధ్వర్యంలో సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు భీమా చెక్కును డీసీఎమ్మెస్ చైర్మన్ తిప్పని లింగయ్య అందజేశారు. మృతుడు శంకర్ పంట రుణం తీసుకోగా అతని పేరిట భీమా కంపెనీకి సొసైటీ ఇన్సూరెన్స్ కట్టడంతో రూ 2 లక్షల ఇన్సూరెన్స్ మంజూరు అయింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కాసు సురేష్, ఏ.డి.సి.సి. బ్యాంక్ మేనేజర్ నరేష్ , పి.ఏ.సి.ఎస్. సీఈవో విష్ణువర్ధన్ రావు చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యురాలు ముస్కలతకు రెండు లక్షల చెక్కును అందజేశారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



**లక్షెట్టిపేట, నవంబర్ 24(ప్రజాజ్యోతి ):** మండలంలోని ఎల్లారంలో సోమవారం ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు మండలంలోని మహిళలకు ఇందిరమ్మ చీరలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. మహిళలు ప్రతి పక్షాల మాటలు నమ్మవద్దన్నారు. అదే విధంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు పింగళి రమేష్, సీసీ సుమలత, విఓ మమత, మాజీ సర్పంచ్ రాజారావు, మాజీ ఉప సర్పంచ్ సత్తవ్వ, డీలర్ పద్మ, నాయకులు శ్రీనివాస్, యేసయ్య, రాజేశం, రమేష్, రజిత తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి




**నస్పూర్ నవంబర్ 24, ప్రజా జ్యోతి:** మహిళలకు వడ్డీలేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెర్ప్ సి ఈ ఓ దివ్య దేవరాజన్, ప్రణాళిక శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చీరల నాణ్యత బాగుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేస్తూ వడ్డీ లేని రుణాలు మహిళలకు పెద్ద ఎత్తున అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ నెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మరొక విడత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రతి శాసనసభ నియోజకవర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యం చేస్తూ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. వడ్డీ లేని రుణ పథకంలో భాగంగా 304 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని, మండల, గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని, ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి శాసనసభ నియోజకవర్గంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని, ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని శాసనసభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యుల సమన్వయంతో విజయవంతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ఎస్సీల పదవులకు అన్యాయం




**లక్షెట్టిపేట, నవంబర్ 24 (ప్రజాజ్యోతి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ఏరియాల్లోని ఉప సర్పంచ్, వార్డ్ సభ్యుల రిజర్వేషన్స్ లో ఎస్సీలకు అన్యాయం చేస్తున్నాయని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గోళ్ళ రాయమల్లు అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... 2011 జనాభా లెక్కల ప్రకారం ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలకు వార్డ్ సభ్యుల రిజర్వేషన్స్ కేటాయించడం అనేది 2018 వరకు జరిగిందన్నారు కానీ 2018 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీలో ఎస్సీ వార్డ్ సభ్యుల ఎన్నికకు రిజర్వేషన్స్ అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీలను మినహాయించి మిగతా అన్ని వర్గాల వారికి 2018 నుంచి నేటి ఎన్నికల వరకు నూతన జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్స్ కల్పిస్తున్నాయని వివరించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీలు జన్మించడమే తప్పా? అని ప్రశ్నించారు. ఏజెన్సీ ఏరియాల్లో ఎస్సీ వార్డ్స్ రిజర్వేషన్స్ తొలగించడం వలన ఉప సర్పంచ్ పదవి తమ వర్గాలకు అందకుండా పోతుందన్నారు. అనంతరం అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు చిప్పకుర్తి నారాయణ మాట్లాడుతూ జనాభాలో రెండున్నర శాతం ఉన్నటువంటి అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్స్ ఇచ్చి బీసీ,ఇతర బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేశారన్నారు. ఇప్పటికైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నటువంటి ఎస్సీ పాలకులు ఈ వచ్చే ఎన్నికల్లో ఎస్సీలకు న్యాయం జరిగేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక మండల ప్రెసిడెంట్ చొప్పదండి రమేష్,మండల నాయకులు తోటపల్లి మహేందర్, లింగంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి



**మంచిర్యాల ,24,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** విద్యార్థులు, యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై డి.సి.పి. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, జిల్లా ఆబ్కారీ - మద్యనిషేధ శాఖ అధికారి నందగోపాల్, జైపూర్, బెల్లంపల్లి ఎ.సి.పి.లు వెంకటేశ్వర్లు, రవికుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ చందన, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో కృషి చేయాలని, మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబి లిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందిం చడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. మందుల దుకాణా లు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాద కద్రవ్యాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

# మైనింగ్‌లో మహిళల ప్రతిభ నిజమైన మహిళా సాధికారితకు ప్రతిరూపం



**మంచిర్యాల/తాండూర్ ,24, నవంబర్ (ప్రజాజ్యోతి ) :** బ్లాస్టింగ్, ఎక్స్‌ప్లోరేషన్, ఫీల్డ్ ఆపరేషన్లు వంటి సాంకేతిక రంగాల్లో మహిళా ఉద్యోగులు ధైర్యంగా, నైపుణ్యంతో పనిచేస్తున్న తీరు అలాగే మైనింగ్ వంటి కఠిన పరిస్థితుల్లో మహిళలు చూపుతున్న ప్రతిభ నిజమైన మహిళా సాధికారితకు ప్రతిరూపమని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) , చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న అన్నారు .. మంచిర్యాల జిల్లా ఖైరగూడ ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మహిళా ఉద్యోగులను అభినందించారు. ఏరియా జీఎం విజయ్ భాస్కర్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కు సాదరంగా ఆహ్వానించారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ నరేందర్‌తో పాటు పలువురు అధికారులు ఈ సందర్శనలో పాల్గొన్నారు. సందర్శన సందర్భంగా ఉత్పత్తి, బొగ్గు నాణ్యత, సేఫ్టీ ప్రమాణాలు, మైనింగ్ కార్యకలాపాలను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకన్న సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుతం రోజుకు సుమారు 12 వేల టన్నుల ఉత్పత్తి జరుగుతుండగా, లక్ష్యాల సాధనలో భాగంగా దీనిని 15 వేల టన్నుల వరకు పెంచే దిశగా చేపడుతున్న చర్యలను ఆయన పరిశీలించారు. జి -10, జి -11, జి -13 గ్రేడ్‌ల బొగ్గు నాణ్యతను ప్రివెంటివ్ , సెలెక్టివ్ మైనింగ్ ద్వారా కాపాడుతున్న విధానాన్ని కూడా ఆయన ప్రశంసించారు. ఆ తరువాత వెంకన్న గోలేటి సిఎచ్ పి , అసిఫాబాద్ రోడ్ రైల్వే లోడింగ్ సైడింగ్‌ను సందర్శించారు. ఏరియా జీఎం , సిఎచ్ పి ఇన్‌చార్జ్ కొటయ్యతో కలిసి రేకు లోడింగ్ కార్యకలాపాలను సమీక్షించారు. రోజుకు నాలుగు రేకుల డిస్పాచ్‌కు అవసరమైన ఏర్పాట్లు, లోడింగ్ వేగం మరియు సమన్వయ విధానాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గోలేటి సిఎచ్ పి లో 6 వేల టన్నుల అదనపు ఏజిఎల్ నిల్వ సౌకర్యం ఏర్పాటు అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. ఇది గ్రేడ్ సెపరేషన్‌ను మెరుగుపరచడంతో పాటు మల్టిపుల్ హ్యాండ్లింగ్‌ను తగ్గించి రైలు రేకుల లోడింగ్‌ను మరింత వేగవంతం చేస్తుందని తెలిపారు. అలాగే 2.5 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో ఉన్న గోలేటి కొత్త ఓసిపి ప్రాజెక్ట్ ప్రస్తుతం పేస్-%×% పర్యావరణ అనుమతి దశలో ముందుకు సాగుతోందని అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మొక్కను నాటారు .

# కార్మిక సంఘాలు కలిసి ఐక్యపోరాటం చేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



**మంచిర్యాల ,24,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి పరిరక్షణ కోసము అలాగే కార్మిక హక్కుల సాధన కోసం విప్లవ కార్మిక సంఘాలు, ఇతర అన్ని కార్మిక సంఘాలు కలిసి ఐక్యపోరాటం చేయాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ( హెచ్‌ఎంఎస్) ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ రియాజ్ అహ్మద్ తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వ పాలనకు మద్దతుగా సిపిఐ, సిపిఎం, టీజీబికేఎస్ లు అలాగే సిపియి, కాంగ్రెస్ పార్టీ లకు అనుబంధ సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి, అధికారుల సంఘంతో కలిసి బొగ్గు బావుల వేలం పాటకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారని, ఈ మేరకు ఉపముఖ్యమంత్రి రాష్ట్రప్రభుత్వం లేక ద్వారా కోరడం జరిగిందన్నారు. కావున ఈ సంఘాలను ప్రభుత్వ సంఘాలుగా హెచ్‌ఎంఎస్ యూనియన్ గా భావిస్తున్నామన్నారు . గత రెండు సంవత్సరాలుగా ఏఐటియుసి అలాగే ఐఎన్టీయూసీ సంఘాలు కార్మిక సమస్యల పట్ల నిజాయితీగా పని చేయకపోవడం వల్ల కార్మికులలో ఈ రెండు సంఘాల పట్ల వ్యతిరేకత మొదలైందన్నారు . ఐక్య కూటమిలో అన్ని సంఘాలు ఉన్నట్లయితే వచ్చే ఎలక్షన్ నాటికి మంచి వారమనే సర్టిఫికెట్ ఇచ్చినట్లు అవుతుందని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఏఐటీయూసీ, సిఐటియు, బిఎంఎస్, ఐఎన్టియుసి, టిబిజికేఎస్ సంఘాలు గతంలో కాంట్రాక్టు కార్మికులతో 18 రోజులు సమ్మె చేయించి ఒక్క పైసా పెంచకుండానే మిగతా సంఘాలతో కలిసి సమ్మెకు ద్రోహం తలపెట్టిన చరిత్ర వారికి ఉందని విమర్శించారు దీన్ని బట్టబయలు చేసిన హెచ్‌ఎంఎస్ యూనియన్ ను వీరి కూటమి నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. ప్రొఫెసర్ కోదండరాం కూడా ప్రభుత్వ భాగస్వామిగా కొనసాగుతూ ఉన్నారని సింగరేణి ఉద్యోగుల సంఘానికి గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతున్నారని, ఈ సంఘాలన్నీ నిజాయితీగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడుతాయ అనే విషయాన్ని విప్లవ కార్మిక సంఘాలు ఆలోచన చేయాలని తమ అభిప్రాయం అన్నారు. గతంలో వీరు కాంట్రాక్టు కార్మికులకు చేసిన అన్యాయానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్‌ఎంఎస్ గా భావిస్తున్నామని అయినప్పటికీ విప్లవ కార్మిక సంఘాలు వీరితో ఐక్య పోరాటాల నిర్వహిస్తామని భావిస్తే హెచ్‌ఎంఎస్ యూనియన్ వారి పోరాటాలకు బయట నుంచి మద్దతు ఇస్తుందని లేదా ఆ సంఘాలు తమ నిర్ణయాలను మార్చుకొని విప్లవ కార్మిక సంఘాల ఎజెండా కోసం నిజాయితీగా పనిచేస్తామంటే హెచ్‌ఎంఎస్ యూనియన్ గా కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

# దివ్యాంగుల సంక్షేమం కోసం ...

**మొదటి పేజీ తరువాయి..**ప ద్ధతిలో దప్పులతో స్వాగతం పలికారు. అలాగే లబ్ధిదారు ల ను మంత్రి పట్టు వస్త్రాలతో స త్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద కు టుంబాలకు గృహం కల్పించ డం రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశమని తెలిపా రు. అర్హులైన ప్రతి కుటుంబా నికి దశలవారీగా ఇండ్లు నిర్మిం చి అందిస్తామని భరోసా ఇ చ్చారు. ఇందిరా గాంధీ కాలం నుంచే పేదల గృహ హక్కుల కోసం ప్రభుత్వాలు పని.చేస్తు న్నాయి. ఈ ప్రయాణాన్ని మ రింత వేగవంతం చేస్తామని మంత్రి అన్నారు. ప్రస్తుతం రా ష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయ ని తెలి పారు. ఇంకా ఇండ్లు నిర్మించని అర్హులకు బ్యాంకులు, శ్రీనిధి, మహిళా సంఘాల (ఎస్ ఎచ్ జి ఎస్) ద్వారా సులభ రుణా లు అందించే విధానాన్ని ప్రభు త్వం అమలు చేస్తోందని చెప్పారు. ఆదిలాబాద్ లో ఏర్‌పోర్టు నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని ప్రకటిం చారు. గ్రామంలో రోడ్లు, వైకుం ఠధామం, ఇతర ప్రజా అవసరా ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తామన్నారు. ఇటీవలి వరదలతో నష్టపోయిన కు టుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్ర భుత్వాల నుంచి త్వరితగతిన సహాయం అందేలా చర్యలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నగేశ్, ఎమ్మెల్యే పా యల్ శంకర్, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, శ్యామల దేవి, ఐటి డిఏ పీవో యువరాజ్, ప్ర జాప్ర తిని ధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహిళా శక్తీకరణే లక్ష్యం

మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన కోసం రాష్ట్ర ప్ర భుత్వం కట్టుబడి పని చేస్తోం దని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. సోమవారం ఆదిలాబాద్ ఎస్టీ యూ భవన్‌లో ఏర్పాటు చేసి న ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్ర మాన్ని మంత్రి జ్యోతి వెలిగించి ప్రారంభించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మహిళలు గృ హాలకు మాత్రమే పరిమితం కాకుండా, సమాజ నిర్మాణంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలో పే తంలో కీలక పాత్ర పోషిస్తున్నా రని గుర్తుచేశారు. మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభు త్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న పథకాలు ఇప్పటికే లక్షలాది కు టుంబాలకు ప్రయోజనం చేకూ రుస్తున్నాయని మంత్రి వెల్లడిం చారు. మహిళల ఆదాయ వనరులను పెంపొందించేందు కు, యజమానులను చేసేందు కు ఆర్టీసీ బస్సులు, సోలార్ ప వర్ ప్లాంట్లు, పెట్రోల్ పంపుల ఏర్పాటు చేస్తున్నామని చెప్పా రు. ఇందువల్ల కుటుంబ ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అలాగే రాష్ట్రంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి రూ. 22 వేల కోట్లు కేటాయిం చామని, ప్రతి నియోజక వర్గం లో 3,500 గృహాలు నిర్మాణ ద శలో ఉన్నాయని తెలిపారు. పే ద కుటుంబాలకు 200 యూని ట్ల ఉచిత విద్యుత్ సరఫరా చే స్తున్నామని అన్నారు. మహిళ లు ప్రభుత్వం అందిస్తున్న పథ కాల ప్రయోజనాలను సద్విని యోగం చేసుకుని పొదుపు సం స్కృతి పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. అనంత రం ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ చీరల పంపిణీతో పాటు మహిళా సంఘాలకు రూ. 21.83 కోట్ల ఎస్ ఎచ్ జి రుణాల చెక్కులను మంత్రి అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జి. నాగేశ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వెడ్మ బొజ్జు, డీసీసీబీ చైర్మన్ బోజరెడ్డి, గ్రం థాలయ సంస్థ చైర్మన్ మల్లెపూ ల నర్సయ్య, ఎస్పీ అఖిల్ మ హాజన్,

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో సన్మానం



**జన్నారం,నవంబర్ 24 (ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని పొనకల్ గ్రామానికి చెందిన ఈర్నాల భాగ్యలక్ష్మి గంగన్న దంపతుల కుమారుడు ఈర్నాల రాజేష్ ఆదిలాబాద్ రిమ్స్ లో ఎంబిబిఎస్ పూర్తి చేసుకోబోతున్న సందర్భంగా సోమవారం రోజున కాంగ్రెస్ నాయకులు పలువురు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి ఎంబిబిఎస్ సీట్ సాధించే నాలుగో సంవత్సరం పూర్తి చేసుకోబోతున్న రాజేష్ చదువు పేదరికం అడ్డు కాదని నిరూపించాడు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి నిరుపేదలకు ఉచితంగా సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల సుగుణ సత్తన్న, దుర్గం అమృతరావ్, గట్టయ్య, రాజారెడ్డి,నాగేష్ తదితరులు పాల్గొన్నారు

# రిజర్వేషన్లలో బీసీలకు వ్యతిరేకంగా తీసిన...

**మొదటి పేజీ తరువాయి...** వంచించి మోసం చేయడమే అని అన్నారు. మంచిర్యాల జిల్లాలో 300 స్థానాలు స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలు ఉంటే కేవలం 9 స్థానాలు బీసీలకు కేటాయించడం జరిగిందని, ఈ పద్ధతిన కేటాయించిందని , పాత రిజర్వేషన్ల ప్రకారం అయినా 22 శాతం బీసీలకు 33 సీట్లు దక్కాలని కానీ , 9 సీట్లే ఏ రకంగా బీసీ ప్రజలకు రిజర్వేషన్ కల్పించిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు .. జిల్లాలోని నెన్నల, మందమర్రి మండలం భీమారం, కోటపల్లి మండలంలో మొత్తంగానే ఒక్క సర్పంచ్ సీటు కూడా బీసీ ప్రజలకు కేటాయించకుండా, బీసీ ప్రజలను అవమానించారని అన్నారు . అక్కడ మా బీసీ ప్రజలు లేరా అని ప్రశ్నించారు .మొత్తానికి మొత్తంగా జనరల్ స్థానాలను పెట్టుతూ అగ్రవర్ణాల అధిపత్యాన్ని కొనసాగించడం కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తుందని, ఈ అన్యాయానికి వ్యతిరేకంగా బీసీ ప్రజలు ఎక్కడికక్కడ ఉద్యమాలను చేయడం జరుగుతుందని, దానిలో భాగంగానే మంచిర్యాల జిల్లాలో బీసీ ప్రజలు రాజకీయంగా ఎదగాకుండా చేస్తున్న ఈ జీవో నెంబర్ 46 పత్రాలను దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు . ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం బీసీ ప్రజల ఆకాంక్షల కోరిక మేరకు ఈ జీవోను రద్దుచేసి, బీసీ ప్రజలకు దక్కాల్సిన 42 శాతం రిజర్వేషన్ లను కల్పిస్తూ స్థానిక సంస్థలు ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో బీసీ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకుడు కొండిల్లా శ్రీనివాస్, తులా మధుసూదన్, అడ్వకేట్ నటేశ్వర్ కట్టుకోజు రమణ, యోగానంద, మడ్డి వేణుగోపాల్, బిసి జేఏసీ స్టూడెంట్ నాయకులు పూరీల్ల నితీష్, బీసీ నాయకులు బోయిన హరికృష్ణ, రమేష్ యాదవ్, తాజ్, ప్రవీణ్ శర్మ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అవగాహనతోనే ...

**మొదటి పేజీ తరువాయి...** అందజేయడం జరి గింది. సైబర్ నేరగాళ్లు ప్రస్తుత సమాజంలో ఏఐ ఆధారిత వీడియో మెసేజ్ ల ద్వారా మోసం చేస్తున్న తీరు ప్రబలిందని వాటిపట్ల అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు. అదేవిధంగా సైబర్ నెరగాళ్లు ఐపిఓ ద్వారా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ చేస్తుంటారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఫీజులు చెల్లించాలంటూ మోసం చేస్తుంటారని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చు అని స్టాక్ మార్కెట్లో థర్డ్ పార్టీ అప్లికేషన్ల ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేసి మోసం చేస్తుంటారని. ఆన్లైన్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్లను ఉంచి వాటి ద్వారా మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. అత్యవసర సమయంలో ఎలాంటి పత్రాలు లేకుండా తక్కువ రుసుముతో ఎక్కువ డబ్బును లోన్ ద్వారా అంది స్తామంటూ నమ్మబలికి మోసం చేసే ప్రయత్నం జరుగుతుందని తెలిపారు. ఈవారం సైబర్ క్రై మ్ నందు 16 ఫిర్యాదులు అం దాయని తెలియజేశారు.ఆదిలాబాద్ పట్టణానికి చెంది న ఒక వ్యక్తికి ఫోన్ ద్వారా స్టాక్ మార్కెట్ ను ఇన్వెస్ట్ చేయాలం టూ మోసం చేయడంతో బా ధితుడు 59 వేల రూపాయల ను మోస పోవడం జరిగింది. ఉట్నూర్ కి చెందిన ఒక వ్యక్తి వద్ద ఇన్‌స్టాగ్రామ్ నందు షాపిం గ్ పేరుతో నకిలీ వెబ్సైట్ నం దు ఆభరణాలు కొనుగోలు చేయగా, వెబ్ సైట్ నుండి ఎటువంటి బదులు రాకపోవ డంతో కట్టిన 45 వేల రూపాయలను మోసపోవడం జరిగింది. ఆదిలాబాద్ పట్టణా నికి చెందిన ఒక వ్యక్తికి ఆర్మీ అధి, కారినంటూ 50% డిస్కౌంట్ కే వస్తువులను అందజేస్తానని నమ్మబలికి 45 వేల రూపాయలను మోసం చేయడం జరిగింది. జిల్లాలో మహిళ పేరుతో మహిళ ఫో టోలను మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిలింగ్లకు పాల్పడుతున్న వారిపట్ల అప్రమత్తంగా ఉండా లని, తెలియని వెబ్సైట్ లను ఓపెన్ చేయడం, తెలియని అప్లికేషన్లను ఇన్స్టాల్ చేయ డం చేయకూడదన్నారు.